క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దుర్గారావు, వైద్య సిబ్బంది

బొండపల్లి: వైద్యారోగ్యశాఖ కాంటిజెంట్ వర్కర్లు, ఎంప్లాయిస్ యూనియన్ 2025 క్యాలెండర్‌ను స్థానిక పీహెచ్‌సీలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.దుర్గారావు ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. ఆస్పత్రి వైద్యాధికారి ఎల్.సత్యనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

త్రైతసిద్ధాంత భగవద్గీతపై ప్రచారం



మూలబొడ్డవరలో ప్రచారం చేస్తున్న ఇందూ జ్ఞానవేదిక సభ్యులు

శృంగవరపుకోట: మండలంలోని మూలబొడ్డవర, తెన్నుబొడ్డవర, ముషిడిపల్లి, మధుపాడ గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞానవేదిక విజయనగరం కమిటీ సభ్యులు బుధవారం ప్రచారం చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భగవద్గీత మన జీవితాలకు మార్గదర్శి అని, ప్రతి హిందువు పఠించాల్సిన, తెలుసుకోవాల్సిన, ఆచరించాల్సిన ఒక ధర్మం అని చెప్పారు. కార్యక్రమంలో ప్రబోధ సేవాసమితి కమిటీ అధ్యక్షుడు శంకరరావు,సభ్యులు ప్రసాద్,సి.వి. ఎస్. నాయుడు,వంశీ, రాజప్పడు, శ్రీను, సూరిబాబు,రాజేష్, కోటి,లోకేష్, భానుమతి, ప్రమీన, జయలక్ష్మి, రామచంద్ర, శిరీష, లత, త్రివేణి, కృష్ణవేణి, మీనా, బంగారమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరంలో వైద్య శిబిరం



వైద్యసేవలందిస్తున్న డాక్టర్ సుష్మ

గజపతినగరం: స్థానిక గ్రామసచివాలయం-2 పరిధిలో బుధవారం 104 వైద్యశిబిరం నిర్వహించారు. మరుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి సుష్మ, వైద్యసిబ్బంది కలిసి 73 మందికి వివిధ వైద్యపరీక్షలు చేశారు.ఈసందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

అమిత్‌షాను బర్తరఫ్‌చేయాలి



కొత్తూరులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న స్థానికులు, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘ నాయకులు

శృంగవరపుకోట: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్‌పై పార్లమెంట్‌లో అనుచితంగా మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను తక్షణమే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని సీపీఎం, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు డిమాండ్ చేశారు.అమిత్‌షా వ్యాఖ్యలను నిరసిస్తూ కొత్తూరు గ్రామంలో బుధవారం నిరసన తెలిపారు. గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహానికి సీపీఎం మండల కార్యదర్శి మద్దిల రమణ, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల కార్యదర్శి గొల్ల సత్యనారాయణ, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అండేడ్కర్ పేరును వందమార్లు తలచేకన్నా దేవుడి పేరు జపిస్తే పుణ్యం వస్తుందని పార్లమెంట్ సాక్షిగా అమిత్‌షా మాట్లాడడం సిగ్గుచేటున్నారు. ఇది అంబేడ్కర్‌ను అవమానించడమేనని అన్నారు. సీపీఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సహారా బాధితుల ధర్నా రేపు

శృంగవరపుకోట: సహారా బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ ఈనెల 3వ తేదీన పట్టణంలో మహాధర్నా నిర్వహించనున్నట్లు సహారా బాధితుల సంఘం నిర్వాహక కమిటీ సభ్యులు షేక్ అమానుల్లా ఖాన్, ఎం.సూరిబాబు, కె.ప్రకాశ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 9గంటలకు స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న సహారా కార్యాలయం వద్ద చేపట్టనున్న ధర్నాకు సహారా ఖాతాదారులు, ఏజెంట్లు హాజరు కావాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సహారా సంస్థ వల్ల నష్టపోయిన డిపాజిట్ దారులు, ఖాతాదారులకు న్యాయం చేయాలని అభ్యర్థించారు. సహారా ఇచ్చిన బాండ్లకు ఏక మొత్తంలో చెల్లింపులు చేయాలని, సీఆర్‌సీఎస్ సహారా రిఫండ్ పోర్టల్ విధానం రద్దు చేయాలని, మరణించిన ఖాతాదారుల వారసులకు పేమెంట్లు చేయాలన్న డిమాండ్ల సాధన కోసం చేస్తున్న ధర్నా కార్యక్రమానికి అంతా మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



గజపతినగరం: గజపతినగరం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నాయకులతో కలిసి కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



కొత్తవలస: ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకి శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కొత్తవలస: వెలమ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నెక్కల నాయుడుబాబుకు శుభాకాంక్షలు తెలిపి, యూటీఎఫ్ క్యాలెండర్ అందజేస్తున్న ఉపాధ్యాయులు



గజపతినగరం: గజపతినగరంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నాయకులు



లక్కవరపుకోట: యూటీఎఫ్ రూపొందించిన 10వ తరగతి మోడల్ పేపర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

సందడే.. సందడి

- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కోటి ఆశలు...కొంగొత్త ఆశయాలతో ప్రజలు నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. పాత ఏడాది మిగిల్చిన జ్ఞాపకాలతో సరికొత్త లక్ష్యాలతో కొత్తసంవత్సరంలోకి అడుగుపెట్టారు. మంగళవారం అర్ధరాత్రి నుంచే గజపతినగరం, చీపురుపల్లి, ఎస్.కోట నియోజకవర్గాల్లోని పట్టణాలు, పల్లెల్లో సందడి వాతావరణం నెలకొంది. కేకులు కట్‌చేసి 2024కు వీడ్కోలు చెప్పి, 2025కి వెలకమ్ పలకుతూ ఆనందడోలికల్లో తేలిపోయారు. మహిళలు ఇళ్ల ముందు అందమైన రంగవల్లులు వేశారు. బుధవారం ఉదయం రాజకీయ పార్టీల కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలకు, ఎంపీపీలు, జెడ్పీటీసీలకు నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అలాగే అధికారులకు ఆయా శాఖల ఉద్యోగులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్



కొత్తవలస: మాజీ ఎమ్మెల్యే కడుబండికి శుభాకాంక్షలు తెలుపుతున్న డీసీసీబీ మాజీ చైర్మన్ చినరామునాయుడు



గజపతినగరం: గజపతినగరంలో జెడ్పీటీసీ గార తవుడుకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నేతలు



గంట్యాడ: రామవరంలో ఎంపీపీ హైమావతికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీడీఓ రమణమూర్తి, తదితరులు



గుర్ల: ఎంపీపీ పొట్నూరు ప్రమీల, సన్యాసినాయుడు దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగులు



లక్కవరపుకోట: జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మికి శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బొండపల్లి: కేకు కట్ చేస్తున్న ఎంపీపీ చలం నాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు



లక్కవరపుకోట: ఎంపీపీ గేదెల శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు



వేపాడ: కేక్ కట్‌చేస్తున్న ఎంపీపీ సత్యవంతుడు



చీపురుపల్లిరూరల్(గరివిడి): ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, విశ్వేశ్వరరావు దంపతులను సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



చీపురుపల్లిరూరల్(గరివిడి): జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంఈఓలు,ఉపాధ్యాయులు



దత్తిరాజేరు: పెదమానాపురంలో జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి నివాసంలో వేడుకలు



గజపతినగరం: ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపికకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగులు

మొక్కలు నాటడం సామాజిక బాధ్యత



మొక్కలు నాటుతున్న అధ్యాపకులు, విద్యార్థులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, సంరక్షించడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని గరివిడిలో ని అవంతి సెయింట్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాషువా జయప్రసాద్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో బుధవారం మొక్కలు నాటారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని నివారించేందుకు విరివిగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. నూతన సంవత్సరంతో మొక్కలు నాటడం వంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విద్యార్థులను అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ,ఏఓ జి.అనిల్‌కుమార్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆర్.శివ, వివిధ విభాగాధిపతులు,ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

సారూ...మూణ్నెళ్లు దాటిపోయింది..!

- మూడు నెలల క్రితం కురిసిన వర్షాలకు కూలిన నాగంపేట పాఠశాల ప్రహరీ
- పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే, అధికారులు
- నేటికీ లభించని పరిష్కారం



పంట పొలాల మధ్య ఉన్న నాగంపేట ప్రాథమిక పాఠశాల



సెప్టెంబర్‌లో కురిసిన వర్షాలకు కూలిన ప్రహరీ



కూలిన ప్రహరీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కళా వెంకటరావు (ఫైల్)

చీపురుపల్లి: తుఫాన్ ప్రభావంతో 2024 సెప్టెంబర్ 7,8,9 తేదీల్లో అధిక వర్షపాతం నమోదయ్యింది. దీంతో మండలంలో చాలా చోట్ల చెరువులకు గండ్లు పడగా, నాగంపేట ప్రాథమిక పాఠశాల ప్రహరీ పూర్తిగా కూలిపోయింది. ఈ పాఠశాల పంట పొలాల మధ్య చెరువును ఆనుకుని ఉంది. ప్రహరీ లేకపోవడంతో విద్యా ర్థులకు రక్షణ లేకుండా పోయింది. పాఠశాల విరామ సమయాలతో పాటు విద్యార్థులను ఆటలాడుకు నేందుకు బయటకు పంపించాలంటే ఉపాధ్యాయులకు తలనొప్పిగా మారింది. పక్కనే చెరు వు ఉండడంతో విద్యార్థులు అటువైపు ఆటలాడు కునేందుకు వెళితే ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతు న్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంట పొలా లు, చెరువుల నుంచి వర్షపు నీరు అంతా పాఠశాల ఆవరణలోకి వచ్చేసింది. పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు అధికారులతో కలిసి సెప్టెంబర్ 10న సందర్శించి, కూలిన ప్రహరీని పరిశీలించారు. తక్షణమే ఎస్టిమేషన్లు సిద్ధం చేసి ప్రహరీ నిర్మాణం చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అయితే ఇదంతా జరిగి మూడు నెలలు దాటిపోయి క్యాలెండర్ కూడా మా రిపోయింది. కానీ ఇంతవరకు ఎక్కడ ఎలాంటి పునరుద్ధరణ చర్యలు జరగలేదు. ఇది కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యా నికి నిదర్శనమని విద్యార్థుల తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు. చిన్నారుల ప్రాణా లు అంటే కనీసం లెక్కలేదా అంటూ గ్రామస్తులు మండిపడుతున్నారు. సాక్షాత్తూ ఎమ్మెల్యే వచ్చి చూసినప్పటికీ ఇంతవరకు ఎలాంటి చర్యలు లేకపోవడంపై సర్వ త్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

నాడు వద్దన్నారు.. నేడు ముద్దంటున్నారు..!

- సమగ్రభూరీసర్వేపై నాడు దుష్ప్రచారం చేసిన కూటమి నేతలు
- నేడు సర్వే పునః ప్రారంభించిన కూటమి సర్కార్



చంద్రంపేటలో తాజాగా సర్వే ప్రారంభించిన సిబ్బంది

గంట్యాడ: గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూసర్వేపై ఎన్నికలకు ముందు టీడీపీ అ. దినేత చంద్రబాబునాయుడు, టీడీపీ, జనసేన కూటమి నేతలతో పాటు ఎల్లో మీడియా చేసిన దుష్ప్రచారం అంతా ఇంత కాదు. ఈ సర్వేపై రైతుల్లో, ప్రజల్లో అనేక సందేహాలు రేకెత్తించారు. అప్పటిలో ప్రతిపక్ష నేత హోదాలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల బహిరంగ సభల్లో సమగ్ర భూరీసర్వేను ఉద్దేశించి...'తమ్ముళ్లూ మీ భూములను జగన్‌మోహన్‌రెడ్డి లాగేసుకుంటున్నాడు. కూటమిని గెలిపిస్తే భూసర్వేను రద్దు చేస్తాం.. మీభూములను కాపాడుతాం' అంటూ మైక్ పట్టుకుని ఉన్నవి లేనివీ కల్పించి చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించారు. ఎల్లోమీడియా, సోషల్ మీడియాలో ఎడాపెడా కథనాలు ప్రచురించేశారు. ఏ సర్వేను అయితే రద్దు చేస్తామని నాడు చంద్రబాబు చెప్పారో అదే సర్వేను ఇప్పుడు ప్రభుత్వం పునః ప్రారంభించడంపై సర్వత్రా చర్చించుకుంటున్నారు.

వందేళ్ల తర్వాత సర్వే

రైతులు ఎన్నో ఏళ్లుగా భూసమస్యలను ఎదుర్కొంటున్నారు. భూమి ఒకరిది అయితే మరొకరి పేరున రికార్డుల్లో నమోదు కావడం, సర్వే నంబర్లల్లో తప్పులు, సరిహద్దుల సమస్య , ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కావడం వంటి అనేక సమస్యలు ఉన్నాయి. తమ భూసమస్యలు పరిష్కరించాలని కోరుతూ రైతులు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ ఏళ్ల తరబడి తిరిగే వారు. జిల్లా స్థాయిలో జరిగే గ్రీవెన్స్ కార్యక్రమాల్లోనూ భూ సమస్యలపైనే అధిక సంఖ్యలో ఫిర్యాదులు వచ్చేవి. రైతులు ఏ అధికారి వద్దకూ, ఏ కార్యాలయానికి వెళ్లాల్సిన పని లేకుండా వారి భూసమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సమగ్ర భూరీసర్వేకు శ్రీకారం చుట్టింది. ఆంధ్రప్రదేశ్‌లో వంద సంవత్సరాల తర్వాత సమగ్రభూరీసర్వేను జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రారంభించింది. అంతకుముందు ప్రభుత్వాలు ఈఆలోచన కూడా చేయలేకపోయాయి.సర్వే ఆఫ్ ఇండియా, రెవెన్యూ, సర్వే,పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల సంయుక్త భాగస్వామ్యంతో 2020లో 'వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష' పథకం పేరుతో రాష్ట్రంలో మొదటి విడత సమగ్ర భూరీసర్వేను గత ప్రభుత్వం ప్రారంభించింది.మూడు దశల్లో 2023 జనవరి నాటికి సర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వేలమంది సర్వే బృందాలతో, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, డ్రోన్‌లతో సర్వే చేపట్టారు. గంట్యాడ మండలంలో 45 గ్రామాలు ఉన్నాయి. వీటిలో 20 గ్రామాల్లో గత ప్రభుత్వంలో భూసర్వే పూర్తయ్యింది. అయితే భూసర్వే పై ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు నుంచే టీడీపీ, జనసేన అగ్రనాయకత్వం నుంచి కింది కేడర్ వరకు వారికి జతకడుతూ ఎల్లోమీడియా ఎంత చెడు ప్రచారం చేయాలో అంత చేశాయి. ఒక విధంగా చెప్పాలంటే భూసర్వే అంటే రైతులు భయపడేంతలా విషప్రచారం చేశారు. ఇంతస్థాయిలో వ్యతిరేకించిన వారే ఇప్పుడు ఏపీ భూసర్వే పేరుతో సర్వేను మళ్లీ ప్రారంభించారు. మండలంలోని చంద్రంపేటలో తాజాగా భూరీసర్వే పనులు ప్రారంభమయ్యాయి.



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో డొంకాడ గ్రామంలో సర్వే చేస్తున్న సిబ్బంది (ఫైల్)

సర్వే చేపడుతున్నాం..

పైలట్ ప్రాజెక్టు కింద మండలంలోని చంద్రంపేటను ఎంపిక చేసి భూసర్వేచేస్తున్నాం. ఇక్కడ సర్వే విజయవంతం అయితే మండలంలోని మిగతా గ్రామాల్లోనూ భూసర్వే చేయిస్తాం.

– నీలకంతేశ్వరరెడ్డి, తహసీల్దార్, గంట్యాడ

పోలీస్ సిబ్బందికి సన్మానం



బదిలీ అయిన పోలీస్ సిబ్బందిని సన్మానిస్తున్న సీఐ జి.ఏ.వి.రమణ,ఎస్ఐ మహేష్

బొండపల్లి: స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి బదిలీ అయిన పోలీస్ సిబ్బందిని ఎస్ఐ యు.మహేష్ ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు.అతిథిగా హాజరైన గజపతినగరం సీఐ జి.ఏ.వి.రమణ మాట్లాడుతూ ఏ రంగంలో అయినా చేసిన సేవలే ఉద్యోగికి సమాజంలో తగిన గుర్తింపునిస్తాయన్నారు. ఎక్కడైనా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని బదిలీ అయిన పోలీస్ సిబ్బందికి సూచించారు.